క్లుప్తంగా

ముత్యాలమ్మకు పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: స్థానిక అంబేడ్కర్‌నగర్‌లోని ముత్యాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం వేడుకలు నిర్వహించారు. అమ్మవారికి అంబేడ్కర్ నగర్, అయ్యగారిపేట ప్రాంత వాసులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేకల భవాని, నర్సింహారావు, పుచ్చా వెంకటేశ్వరరావు, అక్షింతల చంటి, అనిల్, నాని, శంకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

తల్లాడ: రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మండలంలోని గంగదేవిపాడు సొసైటీ కార్యాలయం వద్ద బుధవారం రైతులకు జీలుగు విత్తనాల పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతు పక్షపాతిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తూము వీరభద్రరావు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీఓ సురేశ్‌బాబు, ఏఓ ఎండీ తాజుద్దీన్, నాయకులు రాయల రాము, గణేశుల రవి, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, అడపా అనిల్, మల్లీడు కోటేశ్వర్‌రావు, తొండపు ఆంజనేయులు, పోట్రు శరత్ పాల్గొన్నారు.

రైతు పక్షపాతి.. రాష్ట్రప్రభుత్వం

సత్తుపల్లిటౌన్: దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమానికి పథకాలు అమలుచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తోందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తెలిపారు. సత్తుపల్లి సొసైటీలో బుధవారం రైతులకు 50 శాతం రాయితీపై జీలుగు విత్తనాల పంపిణీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, గొర్ల సంజీవరెడ్డి, వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, సీఈఓ సతీశ్‌తో పాటు మందపాటి ముత్తారెడ్డి, చల్లగుళ్ల నర్సింహారావు, తోట సుజలారాణి, ఎండీ కమల్‌పాషా, పింగళి సామేలు, కోట సత్యనారాయణ, ఎస్‌కే నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం


కమలమ్మ (ఫైల్)

కొణిజర్ల: మండలంలోని తీగలబంజర మాజీ సర్పంచ్ కొలిపాక కమలమ్మ బుధవారం మృతి చెందారు. కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ కన్నుమూశారు. 2013 నుంచి 2018 వరకు సర్పంచ్‌గా పనిచేసిన కమలమ్మ మృతదేహం వద్ద వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించి సంతాపం తెలిపారు.

టీఎస్ఆర్‌జేసీలో ర్యాంకులు


దేవాహర్షారెడ్డి


శ్రీరాముల ఉపేంద్ర


దోనెపూడి కావ్య

మధిర: టీఎస్ఆర్ జేసీ ఫలితాల్లో మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు మెరుగైన ర్యాంకులు లభించాయి. మధిరకు చెందిన నరెడ్ల బాలకృష్ణారెడ్డి - భార్గవి కుమారుడు దేవా హర్షారెడ్డి పదో ర్యాంకు సాధించగా స్విమ్మర్స్ అసోసియేషన్ బాధ్యులు అభినందించారు. అలాగే మాటూరు హైస్కూల్ విద్యార్థి శ్రీరాముల ఉపేంద్ర 89 మార్కులతో రాష్ట్రస్థాయి 499వ ర్యాంక్, దోనెపూడి కావ్య 88 మార్కులతో 484వ ర్యాంకు సాధించారని ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి తెలిపారు.

టాపర్లకు ప్రోత్సాహకాలు

మధిర: పదో తరగతి ఫలితాల్లో 577 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన యశ్వంత్, 575 మార్కులు సాధించిన చింతోజు సాయిగౌతమ్‌ను ఎంఈఓ వై.ప్రభాకర్ బుధవారం సన్మానించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం హెచ్‌ఎం కేబీ.శంకర్రాజు సమకూర్చిన నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం డేవిడ్‌రాజు, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమాన్ పూజకు వేళాయె..

- నేడు ఆంజనేయుని జయంతి
- అంజనాపురంలో పూజలు అందుకుంటున్న భారీ విగ్రహం
- శోభాయాత్ర, అన్నదానానికి ఏర్పాట్లు పూర్తి


సత్తుపల్లిలోని మెట్టాంజనేయస్వామి ఆలయం


అంజనాపురం వద్ద 32 అడుగుల అంజన్న విగ్రహం

తల్లాడ: శ్రీరామబంటు, వాయుదేవుడి పుత్రుడైన హనుమాన్ జయంతిని గురువారం వైభవంగా జరుపుకునేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. తల్లాడ మండలంలో జాతీయ రహదారి పక్కనే అంజనాపరం సమీపాన 25 ఏళ్ల కిందట భారీ ఆంజనేయ విగ్రహాన్ని పతిష్ఠించారు. అనంతర కాలంలో ఆలయం నిర్మించగా.. ఇక్కడికి అంజనాపురం గ్రామస్తులతో పాటు మండల, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారు. ప్రతీ మంగళవారం, ఆదివారం, వివిధ పండుగల సమయంలో ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది.

32 అడుగుల విగ్రహం

12 ఏళ్ల కిందట అంజనాపురం దేవాలయానికి దక్షిణం వైపున జాతీయ రహదారి పక్కన దాతల సహకారంతో 32 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఈ దేవాలయానికి మరింత ప్రాచుర్యం లభించింది. జిల్లావ్యాప్తంగా ఇక్కడకు భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. ఈ ఆలయానికి అనుసంధానంగా పక్కనే రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని పదేళ్ల కిందట నిర్మించారు. ఆంజనేయస్వామి దర్శనం అనంతరం శివుడిని దర్శించుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది.

శోభాయాత్రకు సన్నాహాలు

నారాయణపురం నుంచి అంజనాపురం దేవాలయం వరకు వేలాది మంది భక్తులు శోభయాత్ర నిర్వహిస్తారు. జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ శోభయాత్ర వైభవంగా సాగుతుంది. ఈ సందర్భంగా అంజనాపురంలో మహా అన్నదానం నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది.

ఆలయాల ముస్తాబు

సత్తుపల్లిటౌన్: హనుమత్ జయంతి వేడుకలను గురువారం నిర్వహించనుండగా, సత్తుపల్లిలోని శ్రీఆంజనేయస్వామి ఆలయాలు ముస్తాబయ్యాయి. అయ్యగారిపేట భక్తాంజనేయస్వామి ఆలయంలో గురువారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. అలాగే, వేంసూరు రోడ్డులోని మెట్టాంజనేయస్వామి ఆలయంలో గురువారం వేదపండితులతో శ్రీరామ మహాయజ్ఞం, అఖండ శ్రీరామ నామ సంకీర్తన పారాయణం, రామ కోటి స్థూపం ప్రారంభోత్సవం, లక్ష తమలపాకులతో పూజ నిర్వహణకు ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు.

జయంతికి ఏర్పాట్లు పూర్తి



అంజనాపురం అభయాంజనేయ దేవాలయంలో ఏటా హనుమాన్ జయంతికి హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తారు. అలాగే, స్వామి వారికి అభిషేకం, తదితర పూజలు చేస్తాం. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమానికి సైతం ఏర్పాట్లు పూర్తయ్యాయి.

-తేరాల రాధాకృష్ణ, అర్చకుడు

మతసామరస్యాన్ని చాటుదాం..


మాట్లాడుతున్న సీఐ తిరుపతిరెడ్డి

కారేపల్లి: భారత పౌరులుగా మతసామరస్యాన్ని చాటుకుందామని, మన దేశ గొప్పతనాన్ని విస్తరింపజేద్దామని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించగా.. ఆయన మాట్లాడారు. రానున్న హనుమాన్ జయంతి, బక్రీద్ పండుగలను ప్రతీ ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని, ఒకరినొకరు గౌరవించుకుంటూ.. దేశ సంప్రదాయాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామని, శాంతియుత మార్గంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజారాం, తురక నారాయణ, అబ్దుల్ మతిన్, మహమ్మద్ పాషా, బిచ్చానాయక్, ఈసం భాస్కర్, జంగా వెంకటేశ్వర్లు, ఎండీ హనీఫ్, తాజుద్దీన్, అంకూస్, షఫీ, అజ్మా తదితరులు పాల్గొన్నారు.

పోడు సాగుదారులపై దాడులు ఆపాలి


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

పెనుబల్లి: పోడు సాగు చేసుకుంటున్న ఎస్సీ, బీసీలపై అటవీ అధికారులు దాడులను ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు జాజిరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలోని వీఎం బంజర్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత, బీసీ వర్గాలు గత 25 ఏళ్లుగా పోడు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవల వారిపై ఫారెస్టు అధికారుల దాడులు పెరిగాయని పేర్కొన్నారు. ఈ దాడులను ఆపడమేకాక, ఉపాధి హామీ కూలీలకు రోజూ రూ.600 చెల్లిస్తూ 150 పనిదినాలు కల్పించాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చిమట విశ్వనాథం, చలమాల విఠల్‌రావు, గాయం తిరుపతిరావు, టి.చిరంజీవి, రమణ, రేసు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్


ఎర్రుపాలెం: మాట్లాడుతున్న ఏడీఏ విజయ్‌చంద్ర

ఎర్రుపాలెం/ముదిగొండ/బోనకల్: విత్తన దుకాణాల డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని మధిర ఏడీఏ స్వర్ణ విజయ్‌చంద్ర, ముదిగొండ, బోనకల్ ఏఓలు సరిత, వినయ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలోని మీనవోలులో జరిగిన డీలర్ల సమావేశంలో మధిర ఏడీఏ మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. అలాగే, ముదిగొండలో రైతులతో ఏఓ మాట్లాడారు. అలాగే, బోనకల్‌లోని రైతువేదికలో విలేకరులతో ఏఓ మాట్లాడారు. స్టాక్ వివరాలు, సేల్స్ రిజిస్టర్లు, స్టాకు బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎర్రుపాలెం ఏఓ బి.సాయిశివ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టానికి తూట్లు..


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వీరభద్రం

కొణిజర్ల: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసే ప్రయత్నం చేస్తోందని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆరోపించారు. బుధవారం ఆయన మండలంలోని బోడియాతండాలో ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించి, కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరు వారాలుగా బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి పేదలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధి కూలీల సమస్యలపై ఈ నెల 30న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్య క్రమంలో యాసా వెంకటేశ్వర్లు, ధరావత్ శ్రీను, అజ్మీరా రాముడు, రాంలాల్, సుభాని, సరోజ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

యూరియా దఫదఫాలుగా వాడాలి


మాట్లాడుతున్న రుక్మిణీదేవి

మధిర: పంటల్లో యూరియాను దఫదఫాలుగా వేయాలని, తద్వారా చీడపీడలు ఆశించే అవకాశం ఉండదని మధిర వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త రుక్మిణీదేవి అన్నారు. మండలంలోని మడుపల్లి రైతువేదికలో బుధవారం నిర్వహించిన ×రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు×సదస్సులో ఆమె మాట్లాడారు. వరిలో ప్రతీ మూడు సీజన్లకు ఒకసారి జింక్‌ను దుక్కుల్లో వేయాలని, పంట కాలం పూర్తయ్యాక వరి కొయ్యల్ని కాల్చకుండా భూమిలో కలియదున్నాలని సూచించారు. ఆ తర్వాత నూనెగింజలు, అపరాల సాగుతో ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఏఓ సాయి దీక్షిత్, ఏఈఓ అమృత, రైతులు పాల్గొన్నారు.

చింతచిగురుతో ఉపయోగాలెన్నో..

- వేసవికాలంలో మాత్రమే లభ్యత
- రుచితో పాటు ఆరోగ్యం కూడా..



సత్తుపల్లిరూరల్: వేసవికాలంలో మాత్రమే దొరుకుతుంది చింతచిగురు. సత్తుపల్లి పరిసర ప్రాంతాల నుంచి కొందరు గిరిజనులు, ఆకుకూరలు అమ్మేవారు చింత చెట్లను ఎక్కి ఉదయం నుంచి సాయంత్రం వరకు చిగురు కోసుకుని సాయంత్రం వేళ అమ్ముతుంటారు. కిలో చింత చిగురు రూ.500 నుంచి రూ.700 వరకు ధర పలుకుతుంది. వేసవి కాలం ఆరంభంలో గాలిదుమ్ములతో కూడిన వర్షాలు పడటంతో.. చింతచెట్లకు చిగురు రావటం ప్రారంభమవుతుంది. చిన్నచిన్న పోగులు చేసి రూ.10 నుంచి రూ.50 చొప్పున అమ్ముతున్నారు. సీజన్‌గా మాత్రమే లభించేది కావడంతో కొనుగోలుకు స్థానికులు ఆసక్తి చూపిస్తున్నారు.

ఆరోగ్య ప్రయోజనాలెన్నో..

చింత చిరుగు తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. కూర వండుకుని తిన్నా.. పచ్చిగా తిన్నా రుచిగా ఉంటుంది. చిగురులో ఫినాల్స్, యాంటి ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంతో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుందని నిపుణులు చెబుతారు. ఈ చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతునొప్పి, మంట, వాపు తగ్గుతాయని నమ్ముతారు. యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు చింత చిగురులో ఉండటమే ఇందుకు కారణం. కడుపులో నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుందని చెబుతారు. జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలగించడంలో చింతచిగురు బాగా ఉపయోగపడుతుంది. ఈ చిగురులో విటమిన్–సీ, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను పటిష్టపరుస్తాయని వైద్యులు చెబుతారు. తరచూ చింత చిగురును తింటే ఎముకలు దృఢత్వాన్ని సంతరించుకుంటాయి. థైరాయిడ్‌తో బాధపడేవారు చింత చిగురును తమ ఆహారంలో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. గుండె జబ్బులను చింతచిగురు దరిచేరనీయదు. శరీరంలో ఎర్రరక్తకణాల ఉత్పత్తి, అవసరమైన పోషకాలను అందించడమే గాక, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింత చిగురును పేస్ట్‌లా చేసి కీళ్లపై ఉంచితే నొప్పులు, వాపులు తగ్గిపోతాయని వైద్యులు చెబుతుంటారు.

నేడు హనుమాన్ జయంతి ఉత్సవాలు

కల్లూరు: కల్లూరు పట్టణంలోని పెద్దచెరువు కట్టమీద వేంచేసి ఉన్న శ్రీశివాంజనేయస్వామి దేవాలయంలో గురువారం హనుమత్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ బాధ్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలచ ప్రధాన అర్చకులు వెంకటనాగసత్య శివకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, 108 సార్లు హనుమాన్ చాలీసా, తమలపాకులతో పూజా కార్యక్రమాలు ఉంటాయని, శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ, అన్నదానం ఉంటుందని వెల్లడించారు.

నాయీబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

వైరా: నాయీబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కుదురుపాక వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు గజ్జెల రామకృష్ణ, కార్యదర్శి ఉబ్బనపల్లి నాగరాజు, కోశాధికారి గజ్జల నరసింహారావు, ప్రచార కార్యదర్శులు కుదురుపాక వెంకన్న, రాచమళ్ల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడు దేవరకొండ కృష్ణ, గౌరవ అధ్యక్షుడు కుదురుపాక కోటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు కుదురుపాక నాగరాజు, మంచికంటి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా నంద్యాల వెంకట నారాయణ, గజ్జల గోపాలకృష్ణ, ముత్తేవి ప్రసాద్, దార్ల అర్లప్పలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుదురుపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతానని పేర్కొన్నారు.

ఏన్కూరులో మల్లు నందిని పూజలు


గార్లొడ్డు దేవాలయానికి వస్తున్న మల్లు నందిని

ఏన్కూరు: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మల్లు నందిని బుధవారం ఏన్కూరు మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గార్లొడ్డు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో, నాచారం అద్భుత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆమె వెంట సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, లాలూనాయక్, నాగేశ్వరరావు తదితరులున్నారు.

ఆడపిల్ల ఇంటికి మణిదీపం


సత్తుపల్లిరూరల్: ఆడపిల్ల తల్లిదండ్రులను సన్మానిస్తున్న అధికారులు


బోనకల్: సన్మాన గ్రహీతలతో అధికారులు


కల్లూరురూరల్: చంద్రుపట్లలో..

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'మా ఇంటి మణిదీపం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆడపిల్ల పుట్టిన దంపతులను సన్మానించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆడపిల్ల ఇంటికి దీపం లాంటిదని పేర్కొన్నారు. అమ్మాయిల పట్ల వివక్ష చూపొద్దని చెప్పారు.

ఎర్రుపాలెం: ఎర్రుపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విజయచంద్ర, ఎంపీడీఓ బి.సురేందర్, ఐసీడీఎస్ ఏసీడీపీఓ జి.కృష్ణశ్రీ, సరిత, సునీత, మధులత, పార్వతి, శిరీష, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పెనుబల్లిలో

పెనుబల్లి: పెనుబల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఏసీడీపీఓ మెహరున్నీషాబేగం, సూపర్‌వైజర్ మల్లీశ్వరి, పి.జయలక్ష్మి, జె.పద్మ, కె.తిరుపతమ్మ, ఎ.హిమబిందు, నాగమణి, బి.కృష్ణ, ఈడా కమలాకర్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి మండలంలో..

సత్తుపల్లిరూరల్: రేజర్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సునీల్‌రెడ్డి, తహసీల్దార్ శివ, ఎంపీడీఓ నాగేశ్వరరావు, గంగాజలం, సుజాత, జానీమియా, వీరవాణి పాల్గొన్నారు.

కల్లూరు మండలంలో..

కల్లూరురూరల్: చంద్రుపట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీఓ నిర్మలజ్యోతి, దాసరి చంద్రశేఖర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల: కొణిజర్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఏసీడీపీఓ ఎం.ఉషారాణి, ఎంపీడీఓ రోజారాణి, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బోనకల్‌లో..

బోనకల్: బోనకల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ రమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, సుజాత, వైద్యాధికారి స్రవంతి పాల్గొన్నారు.

తల్లాడలో..

తల్లాడ: బిల్లుపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శివప్రసాద్, ఎంపీడీఓ సురేశ్‌బాబు, నవ్యశ్రీ, డాక్టర్ నీష్మ, రోజా, రత్నకుమారి, సత్యావతి, భవాణి, మాధవి, సంతోషం, సాయికుమార్, జాన్సీలక్ష్మీ, శ్రావణి పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన నివాళులర్పించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

-సాక్షి నెట్‌వర్క్


తల్లాడ: రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాపా సుధాకర్, పార్టీ నాయకులు


కారేపల్లి: బస్టాండ్ సెంటర్లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


సత్తుపల్లి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, దయానంద్, కాంగ్రెస్ నాయకులు


వైరా: రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వడ్డే నారాయణరావు తదితరులు


ఎర్రుపాలెం: రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు


కొణిజర్ల: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఏన్కూరు: రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న స్వర్ణ నరేందర్, నాయకులు


చింతకాని: రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఓర్సు వీరభద్రం తదితరులు